న్యూశాయంపేట : ప్రభుత్వ (జాగీర్) పాఠశాలలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

ధర్మసాగర్ : మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో బతుకమ్మలతో సీఆర్‌టీలు, ఉపాధ్యాయులు

# పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు

ధర్మసాగర్, అక్టోబర్ 12 : మండలంలోని పాఠశాలలో గురువారం ముందస్తుగానే బతుకమ్మ పండుగ సంబురాలను నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు కలిసి బతుకమ్మ ఆట ఆడారు. పాఠశాల ఆవరణలో బతుకమ్మలను తీసుకవచ్చి ఒక్క దగ్గర పెట్టి ఆట, పాటలతో సందడి చేశారు.

**న్యూశాయంపేట జాగీర్ పాఠశాలలో..**

న్యూ శాయంపేట : గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ పరిధిలోని న్యూ శాయంపేట ( జాగీర్) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, ఛాత్రోపాధ్యాయులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను ఆలంకరించి, ఒక దగ్గర పెట్టి పాటలు పాడుతూ, కోలాటం ఆడుతూ సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరోజ, ఉపాధ్యాయులు సరళ, సుమలత, రాజేశ్వరీ, దేవమణి, సౌందర్య తదితరులు పాల్గొన్నారు. అలాగే, నగరంలోని బాలసముద్రంలో చిన్నారులు బొడ్డెమ్మను ఆడారు. ఈ సందర్భంగా కాలనీలోని చిన్నారులు, మహిళలు ఆట,పాటలతో అలరించారు.

బాలసముద్రంలో బొడ్డెమ్మ ఆడుతున్న చిన్నారులు, మహిళలు

కాలేజీలో అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ అరుణ

## ఎల్బీ కాలేజీలో ఎగ్ డే

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 12 : లాల్‌బహదూర్ కళాశాల పౌల్ట్రీ విభాగంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ ఎగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్డు ఆవశ్యకత, దాని ఉపయోగాలలపై విద్యార్థులు, కాలేజీ సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం కైలాశ్, పౌల్ట్రీ విభాగాధిపతి ఎం విజయ్‌కుమార్, మహేశ్, రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీడీ పోచం

## క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలి

ఏటూరునాగారం, అక్టోబర్ 12 : క్రీడాకారులు స్నేహభావంతో మెలుగుతూ ఆటల్లో తమ ప్రతిభను చూపించాలని ఐటీడీఏ డీడీ పోచం అన్నారు. గురువారం డివిజన్‌స్థాయి ఎంపిక క్రీడోత్సవాలను మండలంలోని చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాలలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా పోచం హాజరై ప్రారంభించారు. ఐటీడీఏ పరిధిలోని 8 పాఠశాలలకు చెందిన 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. అండర్ 14, 17 విభాగాల్లో ఖో–ఖో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. గిరిజన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీఎంవో కోడి రవీందర్, డివిజన్ స్థాయి క్రీడల కన్వీనర్, పీజీ హెచ్ఎం వాసం సారంగపాణి, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

**ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి**

కమలాపూర్, అక్టోబర్ 12 : హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపునకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మర్రిపెల్లి, వంగపల్లి, పంగిడిపల్లి, కమలాపూర్ గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రైతు బంధు, రైతు బీమా, 24గంటల కరెంటు, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు, రుణమాఫీ తదితర పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అందుబాటులో ఉంటూ ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేడీసీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేస్తున్న భాస్కర్‌రావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 12 : హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తెలంగాణ రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా బాధ్యులు నగదు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఇందుకు డాక్టర్ డీవీ భాస్కర్ రావు రూ.45వేలు అందజేశారు. ఈ మేరకు కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు గురువారం ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్, బీకాం టాక్సేషన్ , బీకాం బిజినెస్ అనలిటిక్స్, బీబీఏ కోర్సుల్లో ఆరు, నాలుగు, రెండో సెమిస్టర్లలో అత్యధిక మార్కులు సాధించి మొదటి రెండు స్థానాలు సాధించిన 18 మంది విద్యార్థులకు రూ.3వేలు, రూ.2వేల చొప్పున అందజేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు పులి సారంగపాణి, సంయుక్త కార్యదర్శి కృష్ణమూర్తి, సత్యనారాయణరావు, పురస్కార ప్రదాత డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ఏటా ఇలా పురస్కారాలు అందజేస్తామన్నారు. అనంతరం దాతలను ప్రిన్సిపాల్ రాజారెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వినోద్‌రావు, అధ్యాపకులు లింగారెడ్డి, ఝాన్సీరాణి, సుజాత, పావని, కుమార్, రాజీరు, నవీన్, వినయ్, శ్రీధర్ పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన కమలాపూర్ ఎంపీడీవో

కమలాపూర్, అక్టోబర్ 12 : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జీ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన పల్లవి బదిలీ కావడంతో హసన్‌పర్తి ఎంపీడీవో రామకృష్ణకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. కాగా, తొర్రూరు ఎంపీడీవో బాబు పూర్తి స్థాయి ఎంపీడీవోగా కమలాపూర్‌కు బదిలీపై వచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించడంతో ఉపాధిహామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న ఎస్‌బీఐ అధికారులు

## ప్రమాద బీమాతో కుటుంబానికి భరోసా

కాజీపేట, అక్టోబర్ 12 : ప్రతి కార్మికుడు ప్రమాద బీమా పథకంలో చేరాలని, దీంతో కుటుంబానికి ఆపద సమయంలో భరోసాగా ఉంటుదని ఎస్‌బీఐ డీజీఎం వివేక్ చంద్ర జైస్వాల్ అన్నారు. భవన నిర్మాణ కార్మికుడు కొడవాటి సారయ్య ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మరణించగా బాధిత కుటుంబానికి కాజీపేటలోని ఎస్‌బీఐ అధికారులు గురువారం ప్రమాద బీమా పథకం ద్వారా రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ముఖ్య అతిథిగావివేక్ చంద్ర జైస్వాల్ మాట్లాడుతూ కాజీపేటకు చెందిన కార్మికుడు సారయ్య పనిచేస్తూ కరెంట్ షాక్‌తో మరణించినట్లు తెలిపారు. గతంలో ఆయన కాజీపేట ఎస్‌బీఐలో ప్రమాద బీమా పథకంలో చేరడం వల్ల అతడి మరణాంతరం కుటుంబానికి ఎస్‌బీఐ జనరల్ ఇన్సురెన్స్ ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రమాద బీమా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏజీఎం రఘునాథ్, కాజీపేట బ్రాంచ్ మేనేజర్ షానాజ్ బేగం, ఇన్సురెన్స్ మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి, క్లస్టర్ మేనేజర్ దేవేందర్‌రెడ్డి, బీడీఎం సీహెచ్ వెంకటేశ్, మృతుడి భార్య సుమలత, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ట్రాక్‌మెన్‌లతో మాట్లాడుతున్న జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్

## 'రైల్వే కార్మికులకు మెరుగైన సేవలు అందిస్తాం'

కాజీపేట, అక్టోబర్ 12 : దక్షిణ మధ్య రైల్వేలో త్వరలో జరుగనున్న రైల్వే ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ(ఈసీసీఎస్) ఎన్నికల్లో రైల్వే మజ్దూర్ యూనియన్ డేలిగేట్స్‌ను గెలిపిస్తే కార్మికులకు మెరుగైన సేవలు అందిస్తామని యూనియన్, ఓబీసీ జోనల్ అధ్యక్షులు కాలువ శ్రీనివాస్, అనుములు సంతోష్‌కుమార్ తెలిపారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని పలు రైల్వే విభాగాల్లో గురువారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుత ఈసీసీఎస్ పాలకులు కనీసం జనరల్ బాడీ సమావేశం నిర్వహించకుండా ఎన్నికలకు వెళ్లారని, అదే ఎన్నికలను ఆపేందుకు వారే కోర్టుకు వెళ్లి కుట్రలు చేసి, విఫలమయ్యారన్నారు. రైల్వే ఈసీసీఎస్ సభ్యత్వ కార్మిక సభ్యులందరూ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్యానెల్‌లోని అభ్యర్థులు శ్రీనివాస్, సునీల్, రాఘవేందర్, శ్రీనివాస్ యాదవ్, రాజేందర్, నాగరాజు, రాజు, ఇందా అనిల్, శ్యాం, కృష్ణ యాదవ్, ప్రవీణ్‌కుమార్, వేద ప్రకాశ్, శ్రీనివాస్ రావు, నరేశ్ యాదవ్, సమద్, సంపత్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు సమ్మయ్య, బాలముని రాజు, ఇక్బాల్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

## అగ్గి తెగులుపై ఆందోళన చెందొద్దు

గోవిందరావుపేట : ప్రస్తుతం వరి పైరులో అగ్గి తెగులు, మచ్చ తెగులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు ఆందోళన చెందొద్దని, ముందస్తుగానే మందులు పిచికారీ చేసుకోవాలని వరంగల్ వ్యవసాయ ప్రాంతీయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు నాగభూషణం, శ్రావణ్, పద్మజ, శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలోని చల్వాయి, మచ్చాపూర్ గ్రామాల్లోని వరి పొలాలను వారు గురువారం పరిశీలించారు. అగ్గి తెగులు నివారణకు ఎకరానికి ఐషో ప్రొటీయలిన్ 300 ఎంఎల్ లేదా కాసుబామైసిన్ 500 ఎంఎల్ పిచికారీ చేయాలన్నారు. అలాగే మచ్చ తెగులు నివారణకు పైరో మైసోథెల్ 200 ఎంఎల్, ప్రొటినోకోజల్ 200 ఎంఎల్ మందును కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఏఈవోలు గోపాల్‌రెడ్డి, దాదాసింగ్ పాల్గొన్నారు.